# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు





ఆదివారం - డిసెంబర్ - 10 2023 పేజీలు : 8




తుఫానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం

## ప్రతి రైతునూ, తుఫాన్ బాధితులను...

# ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం
- చంద్రబాబుతోనే రైతాంగానికి మేలు
- రైతులను ఆదుకోలేని ప్రభుత్వం అవసరమా
- వైసీపీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం
- ప్రభుత్వం తీరుపై మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం మండిపాటు
- బాధితులను ఆదుకోవాలని డిమాండ్
- కురుగొండ ,మానమాల గ్రామాల్లో దెబ్బతిన్న పంటలు నాయకులతో కలిసిపరిశీలన

రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రైతాంగానికి అన్నివిధాలుగా మేలు చేకూరుతుందని, మారోమూడు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు కాగానే రైతుల కష్టాలు తొలగిపోతాయని మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన రైతులతో మాట్లాడి పంట నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. అధైర్యపడోద్దంటూ భరోసా ఇచ్చారు. మిచౌంగ్ తుపానుభాదితులను, రైతులను ఆదుకోవడంలో సీఎం జగన్ విఫలయ్యారని మాజీ ఎంపి నెలవలసుబ్రహ్మణ్యం ఆరోపించారు. మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో తుపాన్ వల్ల దెబ్బతిన్న ఓజిలి మండలం లో ని కురుగొండ మనమాల గ్రామంలో సుమారు దాదాపు 1500ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది అని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .ఓజిలి మండలం లోని కురుగొండ మానమాల గ్రామాల్లో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు.శనివారం తుఫాన్ ముంపుకు గురైన గ్రామాల నందు పర్యటించారు.ఆయ గ్రామాలలో తిరుగుతూ రైతులను ప్రజలను తుఫాన్ సంభవించినప్పుడు ఎదుర్కొన్న పరిస్థితులను, ప్రజలను అడిగి తెలుసుకున్నారు.తుఫాను వలన గ్రామాలలో దెబ్బత్తిన రోడ్లను, కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు.

ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)

## నష్టపోయిన వారికి... అండగా ప్రభుత్వం

2

- ఆర్డీవో కిరణ్ కుమార్



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ కిరణ్ కుమార్

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- మాజీ మంత్రి పొంగూరు నారాయణ
- ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి
- టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ
- నెల్లూరు 47,48,49,50 డివిజన్లలో ఓటర్ల జాబితాపై రివ్యూ మీటింగ్

2



నారాయణను సన్మానిస్తున్న కార్యకర్తలు

## మిచౌంగ్ వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో.. ఎమ్మెల్సీ బల్లి పర్యటన



3

ప్రజాప్రశ్న ఆదివారం 10 డిసెంబర్ 2023

# ప్రతి రైతునూ, ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మిచౌంగ్ తుపాను ప్రభావం తో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఇప్పటికీ అధికారులు గానీ వైసీపీ నేతలు గాని పట్టించుకున్న పాపాన పోలేదని సులూరుపేట నియోజకవర్గ టిడిపి మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం విమర్శించారు. ఓజిలి మండలం లోని కురుగొండ మానమాల గ్రామాల్లో సుమారు దాదాపు 1500 ఎకరాల్లో మిరప వరి సవక ఇతర ఆరుతడి పంటలు దెబ్బతిన్న అధికారులు ఇటువైపు చూడకపోవడం బాధాకరమని నష్టాలను అంచనా వేయడానికి ఇప్పటికీ గ్రామానికి రాకపోవడం రైతులకు ప్రజలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందించకపోవడం బాధాకరమని ప్రజలపై చిత్తశుద్ధి లేని వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కురుగొండ మానమాల గ్రామాల్లో శనివారం పర్యటించారు. ప్రతి రైతును ఓదార్చి మూడు నెలలు ఓపిక పడితే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజల కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. తుఫాన్లు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చేవని వాటిని ఎవరు ఆపలేరని విపతులు జరిగినప్పుడు అధికార యంత్రాంగం, ప్రభుత్వం, తక్షణం సహాయ సహకారాలు



అందించి భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వ యంత్రాంగమే మొహం చాటేయడం మంచి పద్ధతి కాదని దుయ్యబట్టారు. తుఫాను ఆగిపోయి ఐదు రోజులు కావస్తున్న ఇప్పటికీ అధికారులు రాకపోవడం ప్రజల కష్టాలు తీర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. కురుగొండ నుంచి గుణపాటి పాలెం వెళ్లే రోడ్లు, తెగిపోయి రాకపోకలకు అంతర్యం కలిగిన తాత్కాలిక యుద్ధ ప్రాతిపదికన రోడ్డు బాగు చేయాలని ప్రజలు మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం కోరారు. త్రాగునీరు లేక అవస్థలు పడుతుంటే త్రాగునీరు ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఓజిలి మండలంలో ఉద్యాన పంటలైన మామిడి, నిమ్మ , అరటి, సపోటా తోటలు భారీగా దెబ్బతిని రైతులు నష్టపోతుంటే ఉద్యానవన అధికారులు, వ్యవసాయ రెవెన్యూ, అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వారి శాపనార్థాలకే ప్రభుత్వం దిగివచ్చి ప్రజలను రైతులను ఆదుకోవాలని లేకపోతే వైసిపి సర్కార్కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి బంగాళాఖాతంలో కలిపేస్తారని నెలవల పేర్కొన్నారు.

**అధికారులు మానవతా దృక్పథంతో ఆదుకోవాలి**

వైసిపి ప్రభుత్వం అధికారి యంత్రాంగాన్ని గ్రామాల్లోకి పంపించి వ్యవసాయ ఉద్యానవన పంటలు దెబ్బతిన్న రైతులను పంట నష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికించి రైతులకు రావాల్సిన నష్టపరికారాన్ని ప్రభుత్వం ద్వారా రైతులకు అందించే బాధ్యత అధికారుల దేనని అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి రైతులకు సాయపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు , తేదేపా యుసతీష్ చంద్ర, సరోజినమ్మ,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, తేదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య, అశోక్ రెడ్డి, ఎస్.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, కార్తీక్ రాజు, శ్రీనివాసులురెడ్డి, మానమాల వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, తేదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







రైతులను ఓదార్చుతు ధైర్యం చెబుతున్నమాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం

# నష్టపోయిన వారికి అండగా ప్రభుత్వం

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** భారీ వర్షాలకు నష్టపోయిన నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ అండగా నిలిచిందని ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో తహశీల్దార్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ తో ప్రాణ నష్టం వాటిల్లకుండా రేయింబవళ్లు తనతోపా టు కలిసి పనిచేసిన తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు సహాయం అందిస్తుందన్నారు. మిచౌంగ్ తో కురిసిన వర్షాలు భారీ నష్టాన్ని మిగిల్చాయన్నారు. అంతకుముందు రాజకీయ పార్టీలతో ఆయన సమావేశమయ్యారు. జిల్లాలోని 60 వేల కుటుంబాలకు 2,500 వంతున పరిహారం అందిస్తామని సీఎం ప్రకటించడం హర్షణీయమన్నారు. 40, 50 ఏళ్ల కింద ఇంతటి భారీ విపత్తు సంభవించిందని తెలిపారు. ఈ విపత్తును ప్రజలు ఎవరు ఊహించలేదన్నారు.



# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ.ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాల్సిందేనని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరం 47,48,49.50 డివిజన్ల పరిధి టీడీపీ కార్యాలయంలో నారాయణ బీఎల్ఏలు, బూత్ కన్వీనర్లు, టీడీపీ శ్రేణులతో ఓటర్ల జాబితాపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఓటరు నమోదుకు చివరి రోజు కావడంతో.వారికి నారాయణ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదే విధంగా జాబితాలో నూతన ఓటర్లను చేర్పించడం, సవరణలు, మార్పులపై టీడీపీ నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ... !టీడీపీ, జనసేన ఉమ్మడి కలయికతో. 2024లో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాశ్రేయస్సు కోసం టీడీపీ శ్రేణులు అహర్నిశలు శ్రమించాలని సూచించారు. ప్రజల ఆశీర్వదంతో రానున్న 2024 ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. అన్ని డివిజన్ల



పరిధిలో ఓటర్ల జాబితాపై సమగ్ర పరిశీలన చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా దొంగ ఓటు అనేదే లేకుండా చేసేందుకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పగడ్బంధీగా ఓటర్ల జాబితాపై సర్వే చేయాలని సూచించారు. అదే విధంగా నూతన ఓటర్ల చేరిక, చేర్పులు, మార్పుల గురించి ప్రజలతో చర్చించాలన్నారు. ఎవరికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా టీడీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు ధర్మారపు సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, మహిళ నగర అధ్యక్షురాలు కపిరా రేవతి, డివిజన్ల ఇన్చార్జిలు, బీఎల్ఏలు, బూత్కన్వీనర్లు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న ఆదివారం 10 డిసెంబర్ 2023

## వైసీపీ నేత తంబిరెడ్డి బలరామిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత తంబిరెడ్డి బలరామిరెడ్డిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. తంబిరెడ్డి బలరామి రెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఉంటూ చికిత్స చేయించుకుని తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నాయుడుపేట పట్టణంలోని బలరామిరెడ్డి నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. బలరామిరెడ్డి పూర్తి ఆరోగ్యంగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరారు. ఆయన వెంట నాయుడుపేట మండలం వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,సురేష్ రెడ్డి, తంబిరెడ్డి హరిబాబు రెడ్డి,తంబిరెడ్డి విజయ్ రెడ్డి, నాయుడుపేట పట్టణ సిఐ నరసింహారావు తదితరులు ఉన్నారు.

## మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీం భాయ్ చెంచయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే కిలివేటి



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేటకు చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీం భాయ్ చెంచయ్యకు కాలు సర్జరీ ఆయన సందర్భంగా ఆ విషయం తెలిసిన వెంటనే సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య వాళ్ల స్వగృహానికి చేరుకుని బలరామిరెడ్డి ని పరామర్శించి మనోధైర్యాన్ని కలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట నాయుడు పేట మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరక్టర్ ఎన్ సి ఆర్,నాయుడుపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, వైకాపా సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మిచౌంగ్ వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో..ఎమ్మెల్సీ బల్లి పర్యటన

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలకేంద్రానికి కూత వేటు దూరంలో ఉంటే నక్కల గిరిజన కాలనీ లో మిచౌంగ్ తుఫాన్ దాటికిదెబ్బతిన్న ఇళ్లను, పరిశీలించిన ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి.ఇంతవరకు ఎవరు కూడా మమ్మల్ని పరామర్శించలేదు అని, ఎమ్మార్వో వచ్చివెల్లినట్లు, వాలంటీర్ మాత్రం ఇంతవరకు మా దగ్గరికి రాలేదు అని ఎమ్మెల్సీ కి తెలిపారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ వెంటనే సంబంధిత అధికారులకు చెప్పి వాలంటీర్ పై చర్యలు తీసుకోవాలి అని ఆదేశాలు ఇచ్చారు. సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తే, ఒక వాలంటీర్ ఇలా సర్వం కోల్పోయిన గిరిజనులను పట్టించుకోకుండా ఉంటే ఎలా అటువంటి వాలంటీర్ పై కచ్చితంగా చర్యలు తీసుకోమని చెప్పారు. వర్షాలకు దెబ్బతిన్న గృహాలను పరిశీలించి, ప్రభుత్వం నుండి రావలసిన నష్ట పరిహారం త్వరగా వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వరదపరిహారం ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల ద్వారా దాదాపు






### తుఫాన్ వల్ల కురిసిన భారీ వర్షాలకు, తాము సర్వం కోల్పోయి వీధిన పడ్డామని బోరున విలపించిన నక్కల గిరిజన కాలనీ కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ బల్లి

30కుటుంబాలవారికి 25కేజీ ల బియ్యం చొప్పున, నూనె పాకెట్ ఉల్లిపాయలు, కిరాణా సరుకులను చిల్లకూరు ఎమ్మార్వో పెంచలయ్య, జడ్పీటీసీ మన్నెం శీనయ్య, డీవీఎమ్సీ మెంబెర్ వాకాటి ప్రభాకర్, వైసీపీ నాయకులు శ్రీనివాసులు రాజు (యోగిరాజు ), వీఆర్వోగిద్దలూరురమణయ్య,వైసీపీ నాయకులుఆధ్వర్యంలో పంపిణీ చేశారు.అక్కడ నివసిస్తున్న గిరిజన కుటుంబాలు వాళ్ళు భారీ వర్షాలకు నష్టపోయినమాకు కష్ట సమయంలో ఆదుకొని మా కడుపు నింపుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులకు చంద్రబాబు అవసరం ఉంది





- **సమాజ మార్పు కోసం టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి**
- **ఓటర్ నమోదు చివరి రోజు కాబట్టి అప్రమత్తంగా ఉండండి**
- **నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు.షేక్. అబ్దుల్ అజీజ్**

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగర నియోజకవర్గం వెంకటేశ్వర పురం లోని టీడీపీ కార్యాలయంలో శనివారం 53, 54 డివిజన్ ల నాయకులు, బూత్ కన్వీనర్ లు, బీ ఎల్ ఏ లతో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఓటర్ నమోదు కు ఆఖరి రోజు కావడంతో ఓటర్ నమోదు పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులకు చంద్రబాబు అవశ్యకత ఉందని, సమాజంలో మార్పు అవసరమని, మార్పు కోసం టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఇర్రిపెరబుల్ డ్యామేజ్ జరిగిందని అందరం కలిసికట్టుగా కష్టపడి పనిచేసి రాక్షస ప్రభుత్వ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అన్నారు. సమావేశంలో క్లస్టర్ ఇంఛార్జి జహీర్ బాషా, సుధీర్, సుధాకర్ రెడ్డి, ఇబ్రహీం, ఖాదర్ బాషా, సాజీద్, షమీం, శ్రీను, వాసు తదితరులు పాల్గొన్నారు

## ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోండి

- **యువతలో నైపుణ్యం వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలుతెలిపిన**
- **ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి.**

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం లోని చిల్లకూరు మండలకార్యాలయంలో లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో బల్లి కళ్యాణ్ చక్రవర్తిమాట్లాడుతూ,ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ను గూడూరు నియోజకవర్గం లోని యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని తమ లోని ప్రతిభ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, తమ ప్రాంతం లోని ప్రజలకు చేసిన గొప్ప కార్యక్రమం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంఅని తెలియజేసారు.



ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతోమంది ముఖ్యమంత్రులు వచ్చినా, ఇటువంటి గొప్ప కార్యక్రమాలు చేసిన వాళ్ళు ఎవరు లేరని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గర్వించదగ్గ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని యువత కోసమే ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. ఈముఖ్యమంత్రి వచ్చిన తరువాత రాష్ట్రం లోని క్రీడామైదానాలు చాలా వరకు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగింది అన్నారు. క్రీడాలతోనే మానసిక ఉల్లాసం వస్తుందనే ఉద్దేశ్యంతో ఇటువంటి గొప్ప కార్యక్రమం ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టడం జరిగిందని, నియోజకవర్గం లోని యువతీ యువకులు ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పిలుపునిచ్చారు. చిల్లకూరు జడ్పీటీసీ మన్నెం శీనయ్య, డీవీయంసి మెంబెర్ వాకాటి ప్రభాకర్, ఎంపీటీసి చెంగయ్య,ఎంపీటీసీ జానకిరామ్,ఎంపీడీఓ,ఎమ్మార్వో,క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 10 డిసెంబర్ 2023

# తుఫాన్ బియ్యం సచివాలయ సిబ్బందికి కాసుల వర్షం



**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గత వారం రోజులుగా కురిసిన తుఫాను ప్రభావిత ప్రాంతాలలో కేంద్రం మరియు. రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో. నిత్యవసరుకులైన బియ్యం . చక్కెర ..కందిపప్పు. ఎర్రగడ్డలు . .పామాయిల్ . పంపిణీ పరిహారం లో చవటపాలెం సచివాలయ సిబ్బంది సునీల్ .రేషన్ డీలర్ ఇమ్రాన్. విఆర్ఓ రాధాకృష్ణ సౌజన్యంతో చేతివాటం ప్రదర్శించారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా గిరిజన హరిజన అరుంధతి నేల క్యాస్ట్ పరిశ్రమ కార్మికులు అధిక సంఖ్యలో జీవనం సాగిస్తున్నప్పటికీ ఇటీవల గూడూరు మున్సిపాలిటీలో విలీనం చేయడం జరిగింది . అయినప్పటికీ కోర్టులో విలీనం సమస్య ఉన్నప్పటికీ గత ఐదు సంవత్సరాలుగా సరైన రోడ్లు త్రాగునీరు నీటి వసతి డ్రైనేజీ తదితర సమస్యలు ఉన్నప్పటికీ చిన్నపాటి వర్షం వచ్చిన వరద నీరు తాకిడి అధికంగా ఉంటుంది. గత రెండు రోజులు క్రితం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నేరుగా మురళీధర్ స్థానిక ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి మరో రెండు రోజులలో వర్ష ప్రభావిత ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి నిత్యవసర సరుకులతో పాటు .నగదును కూడా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ .అవి కేవలం ప్రకటనలకే పరిమితమైన .ఈ తుఫాన్ సచివాలయ సిబ్బందికి కాసులు వర్షం కురిపిస్తుందని చెప్పవచ్చు. తుఫాన్ బియ్యాన్ని ఇతర సరుకులను పంపిణీ చేయకుండా బియ్యానికి 10 రూపాయల చొప్పున చెల్లించి .బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగ మురళికి .ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసినప్పటికీ . ఖాతారు చేయకుండా వారితో మాకు పనేంటి మా సంపాదినే మాకు ముఖ్యం అని . తీరుతో సచివాలయ సిబ్బంది వ్యవహరిస్తున్నారు .ఈ విషయంపై ఆర్డిఓ కు ఫిర్యాదు చేసినప్పటికీ వారు స్పందించకపోవడం గమనార్థ..రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ అనేక సంక్షేమ పథకాలు పథకాలు తీసుకొచ్చినప్పటికీ. గ్రామ సచివాల వ్యవస్థ వాటిని నిర్వీర్యం చేసి. జగన్ సర్కార్ చెడ్డ పేరు తెచ్చే పనిలో ఉన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఈ ప్రభావం తీవ్రత చూపుతుందని .స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రాజీమార్గమే రాచమార్గం అది తెలుసుకున్న వాడి జీవితం బాగుంటుంది

- ప్రజలు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి
- సీనియర్ సివిల్ జడ్జ్ మురళీధర్ ఆధ్వర్యంలో లోకా అదాలత్



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** లోకా అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ .మురళీధర్ తెలిపారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని కోర్టు భవనంలో జరిగిన లోక్ అదాలత్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు.కక్షిదారులకు పలు సూచనలు చేశారు...రెండోపట్టణ పరిధిలోని కోర్టు ప్రాంగణంలో శనివారం లోక్ అదాలత్ జరిగింది.ఈ లోక్ అదాలత్ లో కక్షిదారులు పాల్గొని పలు కేసులను పరిష్కరించుకున్నారు..ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో న్యాయమూర్తి మురళీధర్ మాట్లాడు తూ...లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్నారు. కక్షలు,కార్పణ్యాలకు పోకుండా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు.చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన వివరించారు.ఈ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు పి లోకనాథం, ఎజెయంఎఫ్ సిరెండవ తరగతి న్యాయమూర్తి పి శంకరయ్య, బారు ప్రెసిడెంట్.చంద్రశేఖర్,న్యాయవాదులు, పోలీసులు,కక్షిదారులు, పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లలో నీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపుతా



- గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** టిడ్కో ఇళ్లలో నీటి సమస్య గురించి చెప్పిన వెంటనే, మున్సిపాలిటీ కమిషనర్ కి ఫోన్ చేసి, టిడ్కో ఇళ్లలో నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశాలు ఇవ్వడం,కమిషనర్ నీటిని సరఫరా చేసే అధికారి గోపాల్ సింగ్ కి సమాచారం ఇవ్వగా 8వాటర్ ట్యాంక్ లను పంపించి సమస్య కు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే డాక్టర్ వరప్రసాద్ రావు.రాబోయే రెండు మూడు రోజుల్లో టిడ్కో గృహాలలో నీటి సమస్యలేకుండా, ముఖ్యమంత్రి తో మాట్లాడి పరిష్కారం చూపుతామని మాట ఇచ్చిన ఎమ్మెల్యే వరప్రసాద్ రావు.తనకి టిడ్కో ఇళ్లలో నీటి కొరత ఉందని అర్జీ ఇవ్వండి నేను నా ఎమ్మెల్యే సొంత నిధులు ద్వారా శాశ్వతంగా పరిష్కారం చూపుతాను అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు.టిడ్కో ఇళ్లలో నీటి సమస్య ఉందని, ప్రజలు అల్లాడిపోతున్నారు అని చెప్పిన వెంటనే వాటర్ ట్యాంక్ లను పంపించిన గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన టిడ్కో గృహాల కుటుంబాలు.అలాగే ఎమ్మెల్యే నిధులు ద్వారా లేదా ముఖ్యమంత్రి నిధులు ద్వారా లేదా మునిసిపల్ నిధులు ద్వారా అయినా నీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతాను అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కి మరీమరీ ధన్యవాదములు తెలిపిన టిడ్కో గృహాలలో నివాసం ఉంటున్న కుటుంబాలు.







# వరదసాయంలో చేతివాటం ప్రదర్శిస్తే తాటతీస్తా

- గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వరద బాధితులకు అందించే బియ్యం, సరుకులు లో చేతివాటం ప్రదర్శిస్తే తాటతీస్తాం అని గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు, స్వచ్ఛ్ ఆంధ్ర సంస్థ చైర్పర్సన్ పోనక దేవసేనమ్మ హెచ్చరించారు.కొలతల్లో తేడా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ స్పష్టం చేశారు.గూడూరు పట్టణంలోని సనత్ నగర్ ప్రాంతంలో వరద బాధితులకు బియ్యం,సరకులు అందజేశారు.కొలతల్లో తేడా రావడంతో వారు సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తుఫాను కారణంగా నీట మునిగిన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచింది...ప్రతి కుటుంబానికి 25కేజీల బియ్యం, నూనె,ఉల్లిపాయలు,ఉర్లగడ్డలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది.ఈ క్రమంలో భాగంగా గూడూరు పట్టణంలోని మూడో సచివాలయం పరిధిలోని సనత్ నగర్ ప్రాంతంలో బాధితులకు శనివారం ఎమ్మెల్యే వరప్రసాద్ రావు,స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ చేతులమీదుగా బియ్యం,సరకులు అందజేశారు.పంపిణీకి ముందు ఎమ్మెల్యే బియ్యం,కందిపప్పు తూకాలు వేయించారు.బియ్యంలో మూడు కిలోలు,కందిపప్పులో 250గ్రాముల తక్కువ ఉండడాన్ని గుర్తించారు.దీంతో వరప్రసాద్ రావు,దేవసేనమ్మలు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు అందించే వస్తువుల్లో చేతివాటప్రదర్శించడ ంఏమిటనిప్రశ్నించారు. సచివాలయంలో ంతమంది సిబ్బంది ఉంటే అందరూ ఇక్కడకు ఎందుకు రాలేదని దేవసేనమ్మ అసహనం వ్యక్తం చేశారు.ఇబ్బందులు పడతారని హెచ్చరించారు.అనంతరం పేదలకు బియ్యం,సరకులు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ.సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్ద మనసుతో ఆదుకుంటున్నారని,ప్రజాప్రతినిధులను దగ్గర పెట్టుకుని పంపిణీ చేయాలని సూచించారు. తాగునీటి పైపులైను కోసం గూడూరుకు 69కోట్ల నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారని ఆయన వివరించారు. స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ. నీటమునిగి అవస్దలు పడ్డవారికి సీఎం జగన్మోహన్ రెడ్డివెంటనేబియ్యం,కందిపప్పు,నూనె, ఉల్లిగడ్డలు అందజేయాలని ఆదేశించారని,ఆ ప్రకారం పంపిణీజరుగు తోందన్నారు.అయితే కొలతల్లో చేతివాటంప్రదర్శిస్తాం నినేనుఅనుకోలేదని,ఎమ్మెల్యే ర్తించడంజరిగిందన్నారు.సిబ్బందిపైచర్యలుతీసుకోవడంజరుగుతుందనితెలిపారు.సిబ్బందిఅందరూహాజరుకాకపోవడం ఎమిటని ప్రశ్నించారు.ఇకముందు అలా జరగకూడదని దేవసేనమ్మ వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోమిడి శ్రీనివాసులు,అజీజ్ ఖాన్,అహ్మద్ బాషా,ఆల్తాఫ్,రెవెన్యూ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న ఆదివారం 10 డిసెంబర్ 2023

# వైభవంగా మహారుద్రాభిషేకం



- సింహపురి థార్మిక సంస్థ ఈశ్వరుడికి మహాలింగార్చన, విశేష పూజలు
- ఈశ్వరుడినిప్ దర్శించుకున్న మాజీమంత్రి పొంగూరు నారాయణ.
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి
- విశేషంగా తరలి వచ్చిన భక్తులు

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సింహపురి ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో.కార్తీకమాస మహా రుద్రాభిషేకం. నెల్లూరు నగరం బాలాజీనగర్‌లోని త్యాగరాజ కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాలు సంస్థ వ్యవస్థాపకులు, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం పురస్కరించుకొని.తాత్కాలిక శివలింగానికి.121 రుద్రసూక్త పారాయణాలతో మహా లింగార్చన, మహారుద్రాభిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. అదే విధంగా 11 రకాల ద్రవ్యాలతో స్వామి వారికి విశేష అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. శివనామస్మరణలతో కళ్యాణ మండపం మారుమోగిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు ధర్మవరం సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, విజయభాస్కర్ రెడ్డి..విజేత రెడ్డి టీడీపీ నాయకులు శ్రీనివాసులునాయుడు, చౌదరి, సంధ్య తదితరులు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 3500 మంది తరలి వచ్చి.స్వామి వారిని దర్శించి తరించారు. శ్రీశైలం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ప్రసాదాన్ని భక్తులకి పంపిణీ చేశారు.

అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ

ఇలాంటి మంచి కార్యక్రమాల్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని.సింహపురి ధార్మిక సంస్థ నిర్వాహకుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మీతోపాటు నేను పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రజలందరూ ఆయూర్ ఆరోగ్యాలు..అష్టైశ్వరాలతో జీవించాలని ఈశ్వరుడిని ప్రార్థించడం జరిగిందన్నారు. భువనేశ్వరి ప్రసాద్ రాజకీయాల్లోనూ నిక్కచ్చిగా ఉంటారని కొనియాడారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ ఇంత మంచి దైవ కార్యక్రమం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. నిజాయితీ పరుడు ప్రసాద్ అని కొనియాడారు. రాజకీయాలు నాకు వద్దన్నారు. ప్రజా సేవకుడుగానే ప్రజలకి సేవలు చేసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ధార్మిక సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.







